# కారుచౌకలో 'వైద్య' విద్య

# 'డలియాన్' మెడికల్ యూనివర్సిటీ

**భా**రతదేశంలో మెడిసిన్‌కు విపరీతమైన క్రేజీ పెరిగిపోయింది. సీట్లు మాత్రం తక్కువగా ఉన్నాయి. ర్యాంకు సాధించలేని విద్యార్థులు తమ కోరిక నెరవేర్చుకోవాలంటే ప్రైవేటు కాలేజీలే శరణ్యం. అయితే ప్రైవేటు మెడికల్ కాలేజీలు వసూలు చేస్తున్న ఫీజులు భరించలేని ఎందరో ప్రతిభావంతులైన విద్యార్థులకు మెడిసిన్ చదువు అందరాని ద్రాక్షగా మారిపోతోంది. ఇలాంటి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో చైనాలో మెడిసిన్‌ను అందిస్తోన్నట్లు మెడికో అబ్రాడ్ సంస్థ చెబుతోంది.

మధ్యతరగతి వర్గానికి చెందిన విద్యార్థులు తక్కువ ఫీజుతో మెడిసిన్ చదివేందుకు చైనాలోని డలియాన్ మెడికల్ యూనివర్సిటీ అవకాశాన్ని కలిపిస్తున్నందని మెడికో- అబ్రాడ్ మ్యానేజింగ్ పార్టనర్ వి.రాజారామ్ ఇటీవల ఓ 'అవేర్‌నెస్‌మీట్'లో వివరించారు. మన రాష్ట్రంలోనూ, పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రల్లో గల మెడికల్ కాలేజీల్లో డొనేషన్ల పేరుతో ఆయా యాజమాన్యాలు వసూలు చేస్తున్న భారీ ఫీజులను భరించలేని వి ద్యార్థులు యూరప్‌లో ఉక్రేయిన్, బెలారస్ వంటి దేశాల్లోనూ, ఇటీవలికాలంలో చైనాలో విదేశీ వైద్య విద్యను అభ్యసించేందుకు ఉద్యుక్తులవుతున్నారని చెప్పారు.

చైనాలో గల కొన్ని ఉన్నత స్థాయి వైద్య కళాశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో గల ఎంబిబియస్ కోర్సులకు తలుపులు తెరిచారు. అటువంటి వాటిలో డలియాన్ మెడికల్ యూనివర్సిటీ ఒకటి. ఇది చైనా రాజధాని బీజింగ్‌కు అతి సమీపంలో డలియాన్ పట్టణంలో ఉంది. అమెరికా, ఇంగ్లాండ్‌లో సుశిక్షితులైన సిబ్బందితో, వైద్యపరంగా 'ట్రిపుల్ ఎ స్థాయి' హాస్పిటల్స్‌ను కలిగి అన్ని ఈ యూనివర్సిటీ గత నాలుగేళ్ళుగా ఇంగ్లీషు మీడియంలో కోర్సును నిర్వహిస్తోంది. ఈ యూనివర్సిటీలో సకల సౌకర్యాలతో కూడిన హాస్టల్స్ ఉన్నాయి. ప్రస్తుతం 100 మంది భారతీయ విద్యార్థినీ, వి ద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారు. ముఖ్యంగా పోస్టు గ్రాడ్యుయేషన్ స్థాయి వైద్య విద్యకు ఈ విశ్వవిద్యాలయం పేరు పొందింది. ప్రస్తుతం ఈ యూనివర్సిటీలో 35 స్పెషలైజేషన్లు ఉన్నాయి. ఇందులో సర్జికల్ కాస్మెటాలజీ, న్యూరోసైకియాట్రీ వంటి అరుదైన విభాగాలు ఉన్నాయి. ఈ యూనివర్సిటీ ఆస్పత్రికి రోజుకు 5వేల మంది వరకూ రోగులు చికిత్స కోసం వస్తుంటారంటే ఈ ఆస్పత్రి ఎంత పెద్దదో తెలుసుకోవచ్చు.

## డలియాన్ చరిత్ర

డలియాన్ వైద్య విశ్వవిద్యాలయం 1947లో ప్రారంభమైంది. లిబరేటెడ్ చైనాలో ఏర్పాటైన తొలి రెగ్యులర్ మెడికల్ యూనివర్సిటీ ఇది.

ఆ విశ్వవిద్యాలయంతో తమకున్న అనుబంధం మేరకు భారతదేశం నుంచి విద్యార్థులను ఎంపిక చేసే అవకాశాన్ని తమకు ఇచ్చినట్లు సంస్థ ప్రతినిధి రాజారామ్ చెప్పారు.

చైనాలో ఎంబిబిఎస్ కోర్సు వ్యవధి 5 సంవత్సరాలు. ఒక సంవత్సరం చేయాల్సిన ఇంటర్న్‌షిప్ చైనాలోనైనా, భారతదేశంలోనైనా పూర్తిచేసుకోవచ్చు. అంతేకాదు ట్యూషన్ ఫీజు, హాస్టల్, ఇతర ఖర్చులన్నీ కలిపి ఏడాదికి 8-10 లక్షల రూపాయలు అవుతుంది. ఇక పిజి కోర్సు పూర్తిచేయడానికి సుమారు 10 లక్షల రూపాయలు ఖర్చవుతుంది.



'వరల్డ్ డైరెక్టరీ ఆఫ్ మెడికల్ స్కూల్స్'లో నమోదైన విశ్వవిద్యాలయాల్లో చదివిన విద్యార్థులు MCI(మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) స్క్రీనింగ్ టెస్ట్ రాయవచ్చు. ఈ మేరకు MCI 2002 ఫిబ్రవరి 18న ఎక్స్‌ట్రార్డినరీ గెజిట్‌లో ప్రచురించిందని సంస్థ ప్రతినిధి రాజారామ్ చెప్పారు. అయితే MCI తెల్పిన అర్హతా ప్రమాణాల ప్రకారం విద్యార్థులు విదేశీ విద్యకోసం ఎలిజిబిలిటీ సర్టిఫికెట్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. కోర్సు పూర్తిచేసుకుని వచ్చిన తరువాత స్క్రీనింగ్ టెస్ట్ రాసి పాసైతే భారతదేశంలో ప్రాక్టీసు చేసుకోవడానికి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ లభిస్తుంది.

మన రాష్ట్రంలోని నెల్లూరు, కర్నూల్, విజయవాడ, వైజాగ్, కరీంనగర్, వరంగల్ ప్రాంతాల్లో కో- ఆర్డినేటింగ్ కార్యాలయాలను ప్రారంభించినట్లు రాజారామ్ చెప్పారు.

మెడికో అబ్రాడ్, దాని ప్రాంతీయ కార్యాలయాలు విద్యార్థులకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తా యి. విదేశీ వైద్య విద్యకు సంబంధించిన అన్ని నిబంధనలు తమ కార్యాలయాల్లో తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ఒక్క చైనాయే కాకుండా మధ్యతరగతివారు భరించగలిగే స్థాయిలో ఫీజులు ఉండే ఉక్రెయిన్, బెలారస్ వంటి దేశాల సమాచారం కూడా తమ వద్ద తెలుసుకోవచ్చని రాజారామ్ చెప్పారు.

స్థూలంగా చెప్పాలంటే విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కావాల్సిన పూర్తి సమాచారాన్ని అందించడం, ఎంసిఐ అర్హతా ప్రమాణాల ప్రకారం ఎంపికయ్యేలా చూడడం, కాలేజీలో అడ్మిషన్ ఇప్పించడం, వీసా- స్టాంపింగ్‌తో సహా మొత్తం డాక్యుమెంటేషన్ వ్యవహారం చూడడం, ఎయిర్‌ఫోర్ట్ పికప్ నుంచి కాలేజీ- హాస్టల్స్‌లో విద్యార్థుల్ని చేర్పించడం వరక అన్ని కార్యక్రమాలను మెడికో అబ్రాడ్ చూసుకుంటుందని రాజారామ్ తెలిపారు.

**ఇంకా వివరాలు కావాలనుకునేవారు**

మెడికో-అబ్రాడ్, B-56

జర్నలిస్ట్ కాలనీ, జూబిలీ హిల్స్, హైదరాబాద్,

**040-5510666668, 309626639**

తదితర ఫోన్లలో సంప్రదించవచ్చు.